The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

సంవత్సర చందా రూ ౭
అర్ధ సం॥ ,, ౩-౧౨-౦
విడిప్రతిక ౦-౧-౮

౬౩౩౩౫ హైదరాబాదు దక్కన్
Golconda Patrika. Hyderabad, Dn.

ఒకవారము లెరువాత వ్రాసిరపత్రిక కోరిన వెలకు వరియితి లేదు.

సంపుటము ౭ | శా. శ. ౧౮౫౪ ఆంగీరసనామ సం॥ర భాద్రపద శు॥ ౧౪ బుధవారము 14-9-32 | సంచిక ౩౭

మదరాసు జెయిలులో స్త్రీలు

దొడ్లు స్వయముగ తుడుచుకొనుట

శ్రీ కేదారిసెట్టి పెదరామరాజుగారు విశాఖపట్నం వాస్తవ్యులు ౬ నెలలు శిక్ష ననుభవించిన పిదప నేడు మదరాసు జెయిలునుండి విడుదల చేయబడిరి. వీరు బరంపురంజెయిలునుండి ఇచటికి మార్చబడిరి ఈజెయిలులో కంచముగ్లాసుగూర్చి శుభ్రమైనవి లేవని ఫిరియాదుజేయగ ౫ రోజులు చేతికి బేడీలు వేయబడినని దెల్పుచున్నారు ఈజెయిలునందున్న రాజకీయఖైదీలకు ప్రత్యేకముగ వంటయేర్పాటును చేయవలెనని కోరిరి. అట్లు చేయనందున ఖైదీలు ౫రోజులు నిరశనవ్రతము చేయగ ఏర్పాటు చేసిరి. రాత్రులందు దీపములు కావలెనని కోరి వారమురోజులు నిరశనవ్రతము చేయగ అవికూడ ఒసంగబడెను.

మదరాసు జెయిలునందున్న స్త్రీఖైదీలు వారి కప్పదొడ్లను వారే తుడుచుకొనుచున్నారనియు, అది వారు చాల కష్టముగ నెంచుచున్నారనియు వీరు దెల్పుచున్నారు.

జమ్నానది వరదలు

ఢిల్లీలో ౩ దినములనుండి విపరీత వర్షము

౩ రోజులనుండి ఢిల్లీలో వర్షము విపరీతముగ నున్నది. వరదలు వచ్చునని భీతికలుగుచున్నది. జమ్నా [illegible]లో జగాధి వంతెనదగ్గర నీటికొలత ౩౨ అడుగులని (కిందటిరాత్రి) తంతివార్త వచ్చినది. స్థానిక ప్రభుత్వమువారు జమ్నానదిని ఆనుకొనియున్న పల్లెలలో వరదవచ్చుచున్నదని చాటింపు హెచ్చరిక చేయించిరి.

వరద సంభవించినయెడల వెంటనే నష్టపడునట్టి పల్లెలలోని ప్రజలు పల్లెలను ఖాళీచేసిరి. ప్రభుత్వమువారు కడుజాగరూకతతో మెలగుచుండిరి. జమ్నానది నీటిప్రవాహపు కొలతను ఆతురతతో గమనించుచుండిరి.

షహాదార బ్రిడ్జికి ౫౦ అడుగుల నీరు వచ్చిన గాని భయములేదని తెలియుచున్నది. వెంటనే నీటికొలత ౩౨ అడుగు. మామూలు పరిస్థితులలో ౨౧ అడుగులుండును ౧౯౨౪ సం॥ వరదలలో యిక్కడ ౩౩ అడుగులనీరు వచ్చినది. వర్షము అధికముగా నుండుటచే కాలువప్రవాహములు అపుడలచేరినవి. పశ్చిమ జమ్నాకాలువ జమ్నానది కలియు చోట వెంటయున్నది. ఆకాశమంతయు మబ్బులు పట్టియున్నది. వర్షము తిరిగి కురియునని యే భయము కలుగుచున్నది

రాజప్రతినిధి ప్రసంగము అండ్రూసుగారి భీతి

మిత్రసదనము: భారత సమాధానవర్గమువారు ఈదినము రాత్రి సమావేశమై రాజప్రతినిధి ప్రసంగమును గూర్చి చర్చించిరి. ఉపన్యాసకులలో నొకరైన సి. యఫ్. అండ్రూసుగారు రాజప్రతినిధి ప్రసంగమున రెండు అపాయములున్నవని చెప్పిరి. ఒకటి ఆర్డినెన్సులను శాశ్వతశాసనము చేయు సంకల్పము ఇదినెరవేరుచో భారతజన స్వాతంత్ర్యము పూర్తిగా పరిచ్ఛిన్నమగును. భారతశాసనసభను ప్రతిరాజకీయ సంస్థయును ఈ విపత్తునుతప్పించ యత్నించవలెను. రెండవది కాంగ్రెసును అణచివేసి, ప్రత్యక్షచర్య నెట్టిదానిని అక్రమముగా నిర్ధారించుటకు ఇండియా ప్రభుత్వము ఉద్యుక్తమైనది. ఇప్పటికి భారతదేశమున యేమాత్రపు అభివృద్ధికూడ ప్రత్యక్షచర్యలవలననే సిద్ధించినది. దీనిని పూర్తిగా అక్రమమని త్రోసివేసినచో ఇప్పటికెన్నియో గోడలు భారతదేశమున అడ్డుపడియుండెడివి. ప్రత్యక్షచర్యలు ప్రకృతరాజకీయ స్వాతంత్ర్యాశయముల వ్యాఖ్యానమునకు చాలా సంబంధము. కావున ఈ విషయమై రాజకీయవేత్తలు సముచితముగా ఆలోచింపవలెనని.

నానా రాష్ట్ర సంఘసభకు డివెలరా గారు అధ్యక్షత వహించెదరు

నానాదేశ సంఘసభకు వెలు అయిదవ ప్రతినిధులకు డివెలరాగారు నాయకుడుగా నుండును. నానాదేశ సంఘ కార్యనిర్వాహకసభ యీ నెల ౨౩ తేదీని డివెలరాగారి అధ్యక్షత క్రింద జరుగును ఈ నెల ౨౬ వ తేదీని నానాదేశసంఘ (అసెంబ్లి) సభకుగూడ డివెలరాగారు అధ్యక్షులుగా నుందురు ఆనాడు ఆసభ ప్రారంభింపబడును

దీపావళిఖాదీ విక్రయము

రాజగోపాలాచారిగారి ప్రోత్సాహము

తమిళనాడు కాంగ్రెసు అధిపతులగు సి. రాజగోపాలాచారిగారు క్రిందటి రాత్రి యిక్కడికి విచ్చేసిరి. స్టేషను దగ్గర వీరిని యస్. వి. గోపాలకృష్ణయ్యరు, వి యస్. శివస్వామి అయ్యరు (అడ్వకేటులు) గారు తదితరప్రముఖులు వీరిని సత్కరించిరి. ఖద్దరు ప్రబల ప్రచార ప్రోత్సాహమునకై వీరు యిక్కడకరుదెంచిరని తెలియుచున్నది. రాబోవు దీపావళిపండుగ సందర్భము ఖద్దరు విక్రయమునకు సదుపాయములకు వీరు సలహా నొసంగెదరు. వీరరాఘవపురంలోని ఖద్దరు అద్దకపు కార్యాలయమును వీరు సందర్శించిరి. పర్నాదుపేట, తిరువళ్ళూరి యందున్న వస్త్రాలయములను వీక్షించిరి.

రాజప్రతినిధీ ప్రసంగము వలన నెట్టి లాభమును కలుగలేదు

లండనులో సి యఫ్ ఆండ్రూసుగారి ఉపన్యాసము

నేను సమాధానవర్గము (కన్సీలియేషను గ్రూపు) వారి సభలో రాజప్రతినిధి ప్రసంగమును గూర్చి సి, ఎఫ్. ఆండ్రూసుగారు నుపన్యసించిరి.

"మితవాదులు మరల సహకారము చేయునట్లు వారిని రప్పించుటయే రాజప్రతినిధి ప్రసంగము యొక్క ముఖ్యోద్దేశమై యున్నది. కాంగ్రెసు వారితో రాయభారములను జరుపకుండ కేవలము మితవాదుల సహాయముతో చట్టమును అములులో పెట్టవలెనని దొరతనమువారు తలచుచున్నారు. దీనినే మిత్రభేదమందురు. ఒకపక్షమువారిని చేరదీసి మరియొక పక్షమువారిని తిరస్కరించుచు పరిపాలనమును సాగించుటయే భేదోపాయము. కాంగ్రెసు యింకను అంతరించలేదు. కాని దాని నంతరింప జేయుటకు శక్తివంచన లేకుండ పనిచేసెదము. అందులకు వీలగునచో మితవాదుల సహాయమును గూడ బడయగోరెదము" అని రాజప్రతినిధి సూచించెను. దొరతనము ప్రతిఘటించుటకు మరల నెన్నటికిని శాసనోల్లంఘన మవలంభించకుండునట్లు కాంగ్రెసును పూర్తిగా నడచివేసిన పిమ్మటనే భారత్యభారతీయులకు స్వపరిపాలనము నేర్పరుప వలెనని దొరతనము వారు తలచుచున్నారు.

హానికరమగు చట్టము

ఆర్డినెన్సులను చట్టముగా చేయుకొనుట చాల హానికరమగు ప్రయత్నము. ఈచట్టమును భారతశాసనసభలో నుపపాదించెను, దీని నామోదించినచో త్వరలో స్వపరిపాలనము లభింపగలదను దురాశవలన మితవాదులు దీనినామోదించినను గూడ ఆశ్చర్యమేమియును కలుగనవసరములేదు. సాత్విక విరోధమనగా మహాత్ముని సంబంధముగల ఆక్షేపణ అహింసాత్మకమగుటచే ఆక్షేపణకూడ నేరమే. అను చట్టము నామోదింపబడినచో ఆంగ్లేయుల స్వాతంత్ర్యములకు మూలాధారమగు ముఖ్యసిద్ధాంతమునకే ముప్పు కలుగును, కాన ఈచట్టమును శాసనసభవారామోదింపకూడదు దీనిని గూర్చి యిప్పుడె గట్టిప్రచారమును చేయవలెను. లేనిచో యిండియాలో చాల హానికరమగు పరిస్థితి యేర్పడును.

ఇంగ్లాండులో భారత జాతీయోద్యమమునకు అనుకూలురగువారు వారివారి పనిని చేయుచుండగా ప్రతికూలురగువారు కన్సర్వేటివుల సహాయమును బడయుటకు చాల ప్రచారమును చేయుచున్నారు బ్లాకుపుటతో త్వరలోనే కన్సర్వేటివుల సభజరుగును అపుడు వారు యిండియా స్వపరిపాలనమును భంగపరచుటకు గట్టి ప్రయత్నమును జేసెదరు.

పార్లమెంటరీ జాయింటు కమిటీ సభ్యులందరును యిండియాలో పని చేసినవారుగానే యుండియుండవలెను వారికి ఇండియానుగూర్చి మంచి అనుభవ మయుండవలెను, వారు భారత స్వపరిపాలనమునకు ప్రతికూలురుగా నుండవలెను అని కన్సర్వేటివులు పట్టుపట్టుచున్నారు.

ఇండియాలోని ప్రజలు అనాగరికులు చదువురానివారు గాన పాశ్చాత్యదేశములలోని ప్రజాస్వామ్య పరిపాలనము యిండియాలో పనికిరాదు, అని మార్నింగుపోస్టు పత్రిక వ్రాసినది ఇపుడుభారత ప్రతినిధి చేసిన ప్రసంగమువలన భారతీయులకు కలిగిన లాభము శూన్యమే యైనను కన్సర్వేటివులు చాలకంగారు పడుచున్నారు" అని ఆండ్రూసుగారు నుడివిరి.

అమెరికాలో ప్రజలకు ఉపాధిని కలుగజేయుట

హోవరుగారి విధానము

అమెరికాలో చాలమందికి ఇంకను జీవనోపాధిని కలుగజేయుటకు ఫెడరలు నిర్మాణకార్యక్రమమును పూర్తిచేయుటకు ఇంకొక 200000000 డాలరులను ఎక్కువగా ఖర్చుపెట్టవలెనని హూవరుగారుత్తరువుజేసిరి. మొత్తము 75000000 డాలరులు ఖర్చుపెట్టబడును.

అక్రమ సమావేశమును చెదరగొట్టుటకు తుపాకులను గాల్చుట

భారతశాసన సభలో హోంమెంబరు తెలిపిన విషయములు

నేడు జరిగిన భారత శాసనసభలో శాంతాసింగుగారు అడిగిన ప్రశ్నకు హెగుగారు రిటుల ప్రత్యుత్తరము నిచ్చిరి,

"అక్రమ సమావేశములను చెదర గొట్టుటకు బెంగాలులో 17 సారులును, సంయుక్తరాష్ట్రములలో 7 సారులును, బీహారు ఒరిస్సాలో 3 సారులును, మదరాసులో 1 సారియును, సరిహద్దురాష్ట్రములో 1 సారియును పోలీసువారు తుపాకులను గాల్పవలసి వచ్చినది బొంబాయిలో 34 మంది చనిపోయిరి, 91 మందికి గాయములు తగిలెను" అని హేగుగారు తెలిపిరి.

దివాను చిమనలాలుగారి గ్రంధమును బ్రిటిషు కష్టమ్సు అధికారులు ఆపివేయుట

"కూలీ" అను శీర్షికతో దివాను చిమనలాలుగారొక గ్రంధమును వ్రాసిరి. లండనులో రాయలు అక్బర్టు డాక్సులో కష్టమ్సు అఫీసరు ఆపుస్తకముల పాకెటిని నిలిపివేసెను. ఆ గ్రంధములో బ్రిటిషు దొరతనమునకు ప్రతికూలములగు విషయములు కలవని అతని కనుమానము కలిగినందున, అతడు రెండు పుస్తకములను కష్టమ్సు బోర్డువారికి పంపెను. అది రాజద్రోహకరమని వారు నిర్ణయించినచో ఆ గ్రంధములను దొరతనమువారు వశపరుచుకొందురు. బ్రిటనులో లేబరు పార్టీ నాయకులకు పంచిపెట్టుటకు యీ పుస్తకములు యిండియానుండి పంపబడెను.

సంఘము వ్యక్తిత్వము

(వి. ఎ)

మహాగంభీరత్వమును, యపారమైన వాయు విశాలతను స్ఫురించు ప్రపంచము మానవ స్థూలదృష్టి కగమ్యమగు సామాన్యమైనను వ్యక్తులపై నాధారపడి యున్నదనుటయం దాశ్చర్యమేమియులేదు. ప్రపంచము భయంకరత్వము వహించుచున్నదనిన, దానియందు సంచరించు వ్యక్తుల కేదో కీడు మూడిన దనియే భావింపవలసియున్నది. దేశమునం దలజడి ప్రబలినచో వ్యక్తులకపరిచితమగు పరిస్థితి పరిణమిల్లినదనియే తలంపవలయును. వ్యక్తులయొక్క యభిప్రాయ భేదములవలన మహాసభలు జీర్ణించుటయో, విశాల మగుటయో సంభవించుచున్నది. స్త్రీపురుషులు కలసి వ్యక్తులగు చున్నారు. స్త్రీయు వ్యక్తియని కొందఱభిప్రాయ పడుచున్నారు. అట్లనుటకు వీలులేదు, కొందఱి దృష్టికి ప్రపంచమంతయు పురుషుల సమూహమువలె కాన వచ్చును. అందు స్త్రీలుకూడా కలరను విషయము మఱచుచున్నారు, స్త్రీలు తమ వ్యక్తిత్వము నిగూఢ స్థితియందో, బాహ్యవ్యవహారము మూలముననో లేక భావనాప్రవృత్తుల ద్వారనో నిరవేర్చుచున్నారను విషయమును మఱువరాదు. విద్య విస్తరించుకొలది, నూతన జ్ఞానము, నూతనోత్తేజము ప్రజ్వరిల్లుచున్నది. ఈ ప్రచండమైన జిజ్ఞాసయందు, పవిత్రమగు నాంతరంగిక జ్యోతి యందు, సూర్యునియందలి కిరణసరణి వివిధములగు మార్గముల ప్రకటితమగుచున్నవి. స్త్రీవిద్యపై కొందరికి సన్మానము. బాల్యవివాహముపై గొందఱు యుద్ధము జేయుచున్నారు. కొందఱు పరమత స్వీకరణము ప్రోత్సహించుచున్నారు. మఱికొందఱు సాంఘిక పద్ధతుల ననుసరించి సూక్ష్మదృష్టితో లోకమును జూచుచున్నారు. ఒకనికి రుచించునది మఱొకనికి రుచింపదు. విషయములు భిన్నరుచికముగా నున్నవి. వ్యక్తులయొక్క అభిప్రాయములు, ఆశయములు, నడవడి, యీవిధముగా నుండవలయునని యొక చట్టము నిర్మాణము జేయుటకు వీలులేదు. సంఘములను సమాజములను స్థిరీకరింపవలయుననిన, వ్యక్తుల, స్థావరమత్యావశ్యకము. జలబిందువులెట్లేకీ భవించి సముద్రమగుచున్నదో వ్యక్తు లట్లేకమనస్కులై సంయుక్త పడవలసి యున్నది.

కాని మనుష్యులు జంతువులవలె తెలివిలేనివారు కారు గాన, పలువిధాలు సమాజములను సంఘములను, సభలను, తిరస్కార భావముతో నెదురాడుట సంభవించుచున్నది. సంఘములు నియమితమైన ధర్మ నిబంధనల వలన బంధీకృత చలనమగుచుండును. వ్యక్తులయొక్క జ్ఞాన కౌశలమట్లు కాల్పనిక ధర్మచట్టముల నన్నికాలములయం దాధారము చేసికొనబడకిష్టపడదు. అందువలన వ్యక్తులకును సంఘములకును తీరని విరోధభావము లేర్పడుచున్నవి. న్యాయసంగతమును, ధర్మబద్ధమును, సంఘము నుల్లంఘించునపుడు వ్యక్తులు సహింపరు. స్వేచ్ఛావాతావరణము ప్రఫుల్లముగా దేశమంతట వ్యాపించుచున్నందున చట్టములచే బంధీకృతమై యుండుట ధర్మమని తలంచుచుండిన యేకీభావము నేడు దిక్కుల కెక్కుచున్నది. ఈ కారణముచేత పలు తెరంగులగు సంఘము లుద్భిజము లైనవి.

పూర్వము, సమాజములు, సంఘములు, దృఢతరమైన గోడలను నిర్మించుకొని పరస్పర వైరుధ్యముచే పూర్వాచార పరాయణత్వముననుసరించి తేరుండెడివి. ఇప్పుడు, జాతీయైక్యముచేతనో మఱే కారణముననో, యొక సమాజము నందలి వ్యక్తు లింకొక సంఘసభ్యులను సన్మానించిమన్నించుచున్నారు. తమ నిగూఢాంతఃకరణములయందు సకలభూతములపై యుదారత్వమేర్పడుచున్నది. ఇట్టి హితత్వమొక్క హిందూదేశముయొక్క సరిహద్దులవరకే ప్రవహించి నిలిచినదని యూహింపజనదు. విదేశములయందలి వివిధసంఘములు భారతీయులను సన్మానించుచున్నవి. స్వతంత్రాశయముగల వారెల్ల భారతీయుల సంస్థలయం దభిమానులై యున్నారు. ఇట్లనుటచే నిరసనభావముచే నసహిష్ణులైనవారు లేరనుటయుగాదు. వ్యక్తుల హృదయాందోళన మొక వైపునకే యొక్క విషయమునందే, యొక్క దృష్టిపథమునందే సాగుచుండును. కొందఱి దృష్టికి దుర్జనునియందు సద్గుణములు, కల్బిషభుజంగమునందు చక్కదనము గోచరించుచుండును. ఒక్క పుష్పమునుండియే అమృతమును, విషమును సంగ్రహించునట్లు మంచి చెడ్డలన్నియెడల గానవగును. ఇట్టి నీతి యుతమైన ధర్మస్వాతంత్ర్యభిత్తివలన సంఘములు పవిత్రమగుచున్నవి,

జగత్తంతయు జ్వలనరూపమున నుండ నందొక వ్యక్తి స్థానాత్వము గాంచుట దుర్లభము. ప్రపంచముతో వేరై మానవుడు స్థిరత్వమేర్పరచుకొన్నన, ప్రాకృతికాభివృద్ధి, కొలదిగనో గొప్పగనో స్తంభించుచుండును. చోరస్థానమందలి పోలీసువారు యేకారణముచేతనైన నొక్క మోటారు నొక్కయెదునిమిషము లాపినచో దానివెంట, నెన్ని యేూసైకిళ్లు, మోటారులు, బండ్లు, పాదచరులు నిలువవలసియుండును. అట్లులనే సంఘమునందలి వ్యక్తి తానాసంఘాభివృద్ధికై జేయూతనొసగకయూరకున్న చోనట్టిసంస్థకొంతలోగొంత దన కర్తవ్యము నెరవేర్చజాలకుండును. కాన దేశకాలపరిస్థితులను సూక్ష్మదృష్టిచే దిలకించి వానికనుకూలముగా వ్యక్తులు ప్రవర్తింపవలసియున్నది. ధర్మమనునది వ్యక్తి సంఘములపై నాధారపడియున్నదా లేక వ్యక్తి సంఘములు ధర్మముపై నిలిచియున్నవా యనుసంశయము తెలిసికొనవలయును. ధర్మభీతి మానవుని సహజగుణములందొకటి. అదిపుట్టుకతో గలుగుచున్నది. బాహ్యకారణముల చే మానవుని హృదయవీథిని ప్రవేశించునదిగాక నీరుగప్పిన నిప్పువలె మనుజునియందు మునికిమై యుండి వాంఛించునపుడెల్ల జాజ్వలితమగుచుండి యున్నది. ఈ సుహృద్భావము నెల్లయెడం బర్షించుచుండవలయును. అట్లుచేయనినాడు విప్లవరూపము లేర్పడుచున్నవి. అగ్నిపర్వతము లకస్మాత్తుగా నగ్నిహోత్రమును వహింపక దినదిన వర్థమానముగా ప్రచ్ఛన్నరూపమున భూగర్భమందు ధనలము వ్యాపించి యేదోయొకనాడు బహిర్గతమగు తెరంగున వ్యక్తుల పరస్పరవిరుద్ధభావములను దినముపెచ్చుపెరిగి యేదోయొకనాడు విప్లవరూపముదాల్చుచున్నది.

కాన ప్రకృతము వ్యావహారిక సాంఘిక వైదిక జాతీయ క్లిష్టసమస్యలు దుర్నిరీక్ష్యములై పిడుగువలె జగత్తున నవతరింపలేదు. వ్యక్తులయసంతృప్తికరమగు ప్రవర్తన వలన సంఘములయొక్క యధర్మ కార్యములవలన లోకము నేడు విప్లవరూపము దాల్చినది.

తిరువాంకూరు శాసనములు

వైస్రాయి ప్రతినిధి అనుమతించ నవసరములేదు

తిరువాంకూరు సంస్థానమునందలి ... శాసనములన్నియు మునుపు గవర్నరు జనరలు ... మహరాజు సంస్థానము లందు పేజిలకుగా నున్నవారికి ... అనుమతి పొందవలసినదిగా యున్న ఆచారము ... తిరువాంకూరు మహారాజావారు విన్నవించుకొనగా, యీ యాచారము విలిపివేయవచ్చుననియు, యికముందు శాసనములు ... ప్రకటనలన్నియు ... పేజంటుకు ఒక నకలు పంపిన ఇండియా ప్రభుత్వమువారు నిర్ణయించిరి.

డా॥ పి. వరదరాజులు నాయుడుగారి గృహమందు వివాహకార్యము

పురప్రముఖులకు విందు గాంధిమహాత్ముని ఆశీర్వచనలేఖ

నిన్నటిదినమున డా॥ పి. వరదరాజులు నాయుడుగారి గృహమందు (మునిసిపల్ రోడ్డు కీల్పాకు) తమ జ్యేష్ఠపుత్రిక యొక్క వివాహ ... పెండ్లికొమార్తపేరు శ్రీమతి లీలావతి. పెండ్లికుమారుడు జెంగుటూరు కాపురస్థుడైన శ్రీయుత పి. గోవిందరాజులు నాయుడుగారి పుత్రుడగు రామచంద్ర నాయుడుగారు బి. ఎస్. సి. వివాహముయొక్క అవరణ మనోహరముగా నలంకరింపబడెను. ... నగరమునుండియు ... నుండియు వచ్చిరి. శ్రీయుత వి. చిన్నస్వామి గారు (...) పౌరోహిత్యము జరిపిరి. వివాహమంటపమునందు జాతీయపతాక మెత్తబడెను.

వధూవరులకు మిత్రులొసగిన బహుమతులలో గాంధిమహాత్ముని శిలావిగ్రహము చాల ఆకర్షణీయముగా నుండెను. ఈ వివాహము సందర్భమున గాంధిమహాత్మునినుండి చేరిన ఆశీర్వచనలేఖను ఈ శిలావిగ్రహముచేత ధరించియుండెను.

అయిర్లండుభూముల కప్పములు

మధ్యవర్తి పరిష్కారమునుగూర్చి అయిర్లండువారి షరతులు

అయిర్లండువారు తమ ... బ్రిటనువారు తెలుపుచున్న పాలుసరి భూమిసిస్తుల తగాదాను మధ్యవర్తులు పరిష్కరించుటకు బ్రిటనువారు అంగీకరించునెడల అవిచారణ కొరకు కాలపరిమితి ... అయిర్లండు దొరతనమువారు నిశ్చయించి దీనినిగూర్చి కిలుకన్నిలో డివాలెరాగారు ముఖ్యమగు ఉపన్యాసము చేసెదరు. అయిర్లండు పౌరవలన పాలుసరి పన్నులను వసూలు చేయుటకు తమకు ... దిని బ్రిటీషువారు బహిరంగ న్యాయస్థానమునందు ... డివలెరాగారు తెలుపెదరు.

అమెరికాలో రేవుస్టీమరు ప్రమాదము

3౦ మంది చనిపోవుట

౫౦ మందికి గాయములు తగులుట

రేవుస్టీమరు ప్రమాదముకలన 3౦ మంది చనిపోయిరి ౫౦ మందికి గాయములు తగిలెను అని యిపుడు తెలిసినది. చాలమంది కనబడుటలేదు, ఫెర్రీబోటు బాయిలరు ఆకస్మికముగ ప్రేలినది. దీనికి కారణము తెలుసుకొనుటకు వేరు వేరుగా మూడువిచారణలు ప్రారంభింపబడెను. "బాయిలరు ౨౫ ఏండ్లనుండి పనిజేయుచుండుటచే చాల ప్రాతదైనది కొన నదియే కారణము" ప్రయాణికులు తెలిపిరి. "ఇది సముద్రములో ప్రయాణము చేయుటకు తగినదికాదు" నావికులు తక్కువగానుండిరి" అని యినుప సనివారు ... వారు తెలిపిరి. ఇంకను యెవరిని అరెస్టు చేయలేదు. స్టీమరు కప్తాను ... గాయములు తగిలెను. ... లో నున్నాడు. ... సంవత్సరముల ... యేండ్లవాడు యీస్టీమరులో పైలటుగా నుండెను. అతడుగూడ యీప్రమాదమువలన చనిపోయెను.

మహాత్మగాంధీ ఉపవాసదీక్ష

సుమారు ఆరుమాసములనుండి మహాత్మాగారు ఇంగ్లాండు అధికారవర్గముతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచుండియే జరుపుచున్నారు. ఆదిహిందువులకు ప్రత్యేక నియోజకముల నిచ్చి హిందువులనుండి వేరుపరుపకూడదనవారు హోరుగారికిని, మాక్డోనాల్డు మంత్రిగారిని కోరియుండిరి. అట్లు వారు ప్రత్యేకించినట్లైన తాను చచ్చుపర్యంతరము ఉపవాస ముండగలనని వ్రాసియుండిరి కాని వీరి వ్రాతతో మనవి చేసినను వారు మాత్రము తమ నిర్ణయమును చేసితీరిరి. ఆదిహిందువులకు ప్రత్యేక నియోజక మిచ్చిరి. గాంధీగారు నుటు ఆగస్టు ౧౮ వ తేదినాడు మంత్రిగారికి వ్రాసిరి. దానికిని సరియైన జవాబు రానందున గాంధీగారు ఈ నెల సెప్టెంబరు ౨౦ వ తారీఖునుండి ఉపవాసదీక్ష ప్రారంభించుచున్నారు. ప్రత్యేక నియోజక పద్ధతి తీసివేయవలెను లేదా తాను ఉపవాసముచే మరణించవలెను. ...సెంటిలో నేదైన నొకటి కావలెనని ఆఖరు జవాబు ౯ వ సెప్టెంబరునాడు వ్రాసినారు. ఈ యుత్తర ప్రత్యుత్తరములు సంపూర్ణముగా ముందుపత్రికలో ప్రకటింపబడును.

తిరువాన్కూరు మహారాణి

స్వదేశమునకు మరలివచ్చుట

తిరువాన్కూరుప్రజలు మహారాణిగారు స్వదేశమునకు సురక్షితముగా వచ్చిరని గొప్పసన్మాన మొసగిరి ... ప్రత్యేకము అందమైనశాల నొకదానిని కట్టిరి. సన్మానమునకు ప్రత్యుత్తరము నొసంగుచు ఇట్లు చెప్పిరి. ... చూచివచ్చినదాని మూలమున స్వదేశాభివృద్ధికి తోడ్పడ ... మని నమ్ముచున్నాను.

క్వైలనులో స్వాగతము

„దేశమును అభివృద్ధిపరచవలె నన్న ఒకరిపలన అగునదికాదు. ప్రాక్ పశ్చిమ దేశముల రెండింటియొక్క ఆదర్శముల ననుసరించి ప్రజలు జాతీయభావములను పెంపొందించుకొన ప్రయత్నించినగాని దేశ మభివృద్ధి నొందజాలదు.” అని క్వైలనులో నిన్నసాయంకాలము ప్రజలొసంగిన సన్మాన సభలో నుడివిరి.

రైల్వేయుద్యోగి హత్య గావింపబడుట

కలహఫలితము

జి. ఐ. పి. రైల్వే ఇన్‌స్టిట్యూటునుండి నొక హైర్మను ఆతనిభార్యతో కలసి యింటికి వెళ్లుచుండెను. ఆసమయమున మరికొందరు రైల్వేయుద్యోగులు వీరిని వెంబడించి, వేళాకోళముగ హైర్మనుతో సంభాషణ ప్రారంభించిరి. మాటలమించి తుదకు చేతులు కలిసినవి. ఈకలహములో హైర్మను నైలరును కత్తితో పొడిచిరి. వివరములు తెలియలేదు.

కాశ్మీర ప్రభుత్వమును గూర్చి వదంతులు

కాశ్మీర ప్రభుత్వమునకు ... కర్తారసింగుగారిని ఆర్థికసభ్యునిగ నియమించుటనుగూర్చి మహారాజాగారికిని ప్రధాని కొల్విను గారికిని విభేదము ఒదవినదని అందువలన మహారాజాగారు వేరొక ప్రధానిని నియమింపదలచిరనియు కలవదంతులు నిరాధారములు. ఈవిషయమైగాని మరేవిషయమైగాని మహారాజాగారికిని కొల్వినుగారికిని విభేదము కలుగలేదు. ఇండియా ప్రభుత్వమువారు మహారాజాను విశ్రాంతి ... సంచారమేగుమని సలహా యిచ్చిరను వదంతియు సత్యదూరము. కొల్విను గారు త్వరలో సిమ్లాపోయి రాజప్రతినిధిని కలిసికొనెదరు, అందువలన ఇట్టివదంతులు పుట్టియుండవచ్చును.

రౌండుటేబిలుసభకు ఆహ్వానములు

మొత్తము ౩౦ మంది ఆహ్వానింపబడుదురు

... మంది సంస్థానాధిపతులు ఆహ్వానింపబడుదురు. బ్రిటిష్ యిండియానుండి ౩౦ మంది ఆహ్వానింపబడుదురు సంస్థానాధిపతుల సభా చాన్సలరు జాంసాహెబు, భోపాలునవాబు, బికనీరు మహారాజా, సర్ అక్బరుహైదరీ, సర్ మీర్జా యిస్మాయిలు, వి. టి. కృష్ణమాచారి కల్నలు హాక్సరు, ... సంస్థానాధిపతిగారు సంస్థానాధిపతుల ప్రతినిధులుగా నుందురు. భారత శాసనసంఘసభ్యులలో ౨౩ మందినిగూడ యీసారి పిలచెదరు ప్రతినిధులు అక్టోబరు నెలలో మొదటివారమున బయలుదేరెదరు. సర్ టి. బి. సప్రూగారును జయకరుగారును వెళ్లి రౌండుటేబిలు సభలో తీవ్రముగా వాదించెదరు అని తెలిసినది.

మొత్తము ౭౦ మందిని ఆహ్వానించెదరు

సంస్థానాధిపతుల ప్రతినిధులు ౧౦ మందియును బ్రిటిష యిండియా ప్రతినిధులు ౬౦ మందియును పిలువబడుదురు.

ఈనెల ౨౦ వ తేదీన రాజప్రతినిధి సంస్థానాధిపతులతో సంభాషించును. మహమ్మదీయులలో ఆగాఖాను సర్ మహమదు యిక్బాలు, ఏ. హెచ్. ఘుజనవీ, డాక్టరు షఫతు అహమదుఖాను, కెప్టను ... (కౌమేలీ)గారు ఆహ్వానింపబడుదురని తెలిసినది.

మౌలానాముఫ్తి మహమ్మదు నైముగారి అరెస్టు

౩౦౦౦ మంది మహమ్మదీయుల యూరేగింపు

జమైతుల్ ఉలేమా కు డిక్టేటరు అగు మౌలానా ముఫ్తి మహమ్మదు నైముగారు ౩౦౦౦ మంది మహమ్మదీయులతో యూరేగింపు జరిపిరి. వారి బజారులో వీరిని ఎమర్జన్సి పవర్సు ఆర్డినెన్సు క్రింద అరెస్టుచేసిరి మనుసు రక్షణార్థ సందర్భమున యూరేగింపు జరిగినది, ప్రధానముగా పోలీసు ... ఏర్పాట్లు చేసిరి. డిక్టేటరును అరెస్టుచేసినను చలింపక యూరేగింపుతో ఫతేపూరు మసీదువరకు పోయిరి. అక్కడ బహిరంగసభ నేర్పరచిరి. మౌలానాగారి అరెస్టునకు వారిని కొనియాడిరి.

ఇంతకు ముందుగనే జుమ్మామసీదునందు సభజరిగెను మసీదులస్వాతంత్ర్యమును గురించి చర్చించిరి. మతమునకు సంబంధములేని యితర సమావేశములు మసీదు ఆవరణలో జరిగినచో పోలీసు కమీషనరుగారు తెలియజేసిన ఆక్షేపణను గురించి తర్కించిరి. ఇంకను సభలు జరుగునని పోలీసువారు కడు జాగ్రత్తగా నున్నారు.

ఖమ్మం తాలూకా

చింత కాని

ఈ గ్రామం ఖమ్మంతాలూకాలో చేరినది. ఇచట పోలీసుఠాణాయున్నది. టప్పాఖానాయున్నది. కొలదికాలము క్రిందట నొకలివాండ్లులేచిపోయినారట. తిండిలేని చాకిరి అహోరాత్రములు చేయవలసివచ్చెనుగదా యని చుట్టుపట్టు చాకలివాండ్లువచ్చి అందరిపనులూ నిగ్గించి వెళ్ళుచుంటారు.

టప్పాఖాన

ఈ మధ్య మునసబుమీద మునిషీగారు రాబడినారు; ఒకరోజున పెద్దపెద్దకేకలువేసి టప్పాఖానా తగులబెట్టినాడు. గ్రామమునకు నిప్పంటించుతానని బయలుదేర పలువురు అపినారు జవాబు నాజము సా॥ గారు వొచ్చివిచారించగా, కొంత ఖుద్దుబుద్ధు అయినట్లు తెలిసి జామీందారు నుంచి రక్షము పమూలు చేసుకొనిఇతనిన్ని పిచ్చివైద్యశాలకు పంపినట్లు వినుచున్నాము.

పినపమండువ

శ్రీయుత జీడికంటి రామారావుగారి ప్రోత్సాహముపల్ల వెలగోటలమంచి యువకులు రామభజనచేయుచున్నారు. రామారావుగారు వెంటవుండే కోనుకలు విరివిగా రాబడుచున్నవి. ఆశ్వీజమాసములో సమారాధన చేయదలచినారు.

ఆస్పృశ్యులు

గ్రామస్థులనుచూచి నిరుత్సాహ తము వీధుల్లో రామభజన చేయుచుండిరి. ఒకరోజున గ్రామములోనికి తమ రామభజనను తీసుకొనివెళ్ళగా గ్రామస్థులుఅట్టి గ్రామములోనికి రానివ్వరిరి. కాని శ్రీ॥ రామారావుగారు వారలకు చేయూత నొసగినారు తన యింటిముందు నిలువబెట్టించి కొంత కానుకచేసి సాగనంపిరి. ఒకటిరెండురోజులు తిరిగి గ్రామములోనికి రాకటా మమానుకున్నారు కాని గ్రామస్థులతో పోటు సమారాధన నేమాదలచినారు. వీరు మద్యపానము నిషేధించుకొన ప్రోత్సాహకారులయినది. వరిసాసమున ... ఎంతశుభావము.

పశువ్యాధి

పెద్దచీకటిపల్లి పశువులు విరివిగా చనిపోవుచున్నవి. ... నిరుపజాలు ... రైతులకు ఈ సందర్భము పశువైద్యుడు (డాక్టరు ...) రాబడినాడు. అకస్మాత్తుగా వారి ... మాచినదిమొదలు రైతులకు ఎక్కడలేని ఆనందము వచ్చి వారిచెంతకరిగి అనుగులకు మడుగులొత్తుతూ వారికి కావలసిన సౌకర్యముల నరుచూ గూర్చిరి. ఆరాత్రి పోయిగా పడుండి వుదయాన తన కర్తవ్యకృత్యములు తీర్చుకొని ౧౦ ఘంటలకు బయలుదేరినాడు పశువుల చూచుటకు ప్రొద్దెక్కినందున కొంతమందిని పశువులను మేతకువోదలినారు, చాలామంది పశువుల నింటివద్దనే వుంచినారు. కాని కొంతమందిమాత్రము ఎందుకు వదలవలెననే పటేలు పటువారీలమీద విరుచుకున్నారు. డాక్టరుగారు ఇటుకచి ఇటునిచి తుదకు రెండుపశువులకు మందుకోసి సరిగాయున ఇంతెజాములేదని వెళ్ళినారు మందువేసిన రెండుపశువులు చచ్చినవి. ఇగమిగిలినవి జాతి అయినవి, మారుగులు మాగాను ... వ్యాధి వ్యాపకము అవుతున్నది. చచ్చిన పశువులను పాతిపెట్టించవలసినదని పటేలు పటువారీలకు హైదరాబాద్ ... జబ్బు కొంచెము తగ్గుచున్నది గాని డాక్టరుగారు మా గ్రామము ఎటువున్నది తిరిగి మాచినాడు గ్రామములో జబ్బు పూర్తిగా నెమ్మదించిన తరువాత వస్తారుకా ... తనకేమో తెలియకున్నదిగారు.

నరకేసరి జ్యోతిష్యము

పరీక్షార్థము ఉచితము

మీరు ఫలము తెలుసుకొనుటకు ఉత్తరము వ్రాయునపుడు మీ వయస్సును తెలిపిన భూతభవిష్యద్వర్తమాన ఫలమును ఉచితముగా కొన్ని సలములు సూచించెదము తపాలలు వెలకు లెక్కుకు ... తో మీవ్రాలచీట్లు పంపవలెను. మేము సూచించినఫలము తృప్తికరమయినయెడల భవిష్యత్తుగురించి మూడు ప్రశ్నలకు ... సంవత్సరముల ఫలము వ్రాయుటకు ౧౩ లు పూర్తిగా అయునా ఫలమునకు రు ౫ లు ... విచారించువారు ఒకరూపాయి మాత్రము చెల్లించవలెను.

చిరునామా ... ఆచార్య 510-A రసిడెన్సి బజారు (రసిడెన్సి హౌజ్ ... వద్ద) హైదరాబాదు, దక్కను)

గోలకొండ పత్రిక
అంగీరస నామసం॥ భాద్రపద శు॥ ౧౫
బుధవారము

గ షీ సి షా జీ3
మా దు ము ల్లి తొ మ్మి ది
నె ల లు దా టి
౧౫ ది న ము లై న ది

మన ఆటగాండ్రు

కొన్ని మాసములకు పూర్వము మన హిందూస్థానము నుండి క్రికెటు ఆటగాండ్రు ఇంగ్లాండువారితో పోటీచేయుటకు వెళ్లియుండిరి. వారి ఖేలనము పూర్తియైనది. ఇంతలో వాపసు వచ్చుచున్నారు. ఈ సందర్భములో వారి ప్రశంస కొంత చేయకతప్పదు. ఈ క్రిక్కెటు ఆట మన దేశముది కాదు. అది పాశ్చాత్యులు కనిపట్టినదే. దాని పేరు సమానాయే మన గిల్లదండా. దీనినే నానా నామములతో నుచ్చరింతురు. చిల్లకోన అనియునందురు. ఈ క్రిక్కెటు ఆట ఆంగ్లేయుల జాతీయ ఖేలనము. అట్టి ఖేలనములో మనవారు పోటికి నిలచిరి. ఆ మాటలో చలి ప్రదేశములో వర్షాకాలమందు మన వారు పోటీచేసిరి. అట్లు చేసియు మనవారాడిన ౨౫ ఆటలలో ౮ లో సమానజయమును, ౯ లో ఓటమియు ౯ లో జయమును పొందిరి. అనగా ఇంగ్లీషువారివలన ౮ ఆటలలో నోడి ౯ ఆటలలో వారి నోడించిరి. మొత్తముపై మనదే గెలుపు.

ఇది మనవారి స్వరాజ్యమున కర్హతను బాగుగా సూచించుచున్నది. ఇంగ్లండు పరిస్థితి ఒకటిన్నర శతాబ్దమునుండి నిరాయుధులై కత్తి పట్టుటకుగూడ భయపడు వారైనను మనవారే ఆంగ్లేయులకన్న మిన్నలైరనగా గర్వించని చచ్చు భారతీయు డెవడుండును?

అయితే ఆటపాటలకు స్వరాజ్యమునకు సంబంధమేమయ్యా? యని తెలియనివారు కొందరు నవ్వవచ్చును. సంబంధమున్నదని ఆంగ్లేయులే బోధించినారు. "The fate of Waterloo was decided on the fields of Eton and Harrow అనగా నెపోలియను చక్రవర్తి వంటి ఉత్సాహసాహసౌదార్య ధైర్యాదిగుణసంపన్నుడైన జగదేక వీరుని వాటర్లూ యుద్ధమందు ఓడించినవారు అంతకు పూర్వము ఈటన్ కళాశాలలో నాటలలో ప్రవీణులైన వారేయని దానియర్థము.

అయితే మన భారతీయుల గెలుపు నుద్దేశించి గుర్తువ్వని గొప్పదన్నట్లు కాకతాళీయ న్యాయమైయుండును అని కొందరు ఆక్షేపింపవచ్చును. ఇది ప్రథమపర్యాయము కాదు మీ జ్ఞాపకము సరియైన ౧౯౧౧ సంవత్సరములో నిట్లనే కొందరు భారతీయులు ఇంగ్లాండుకుపోయి అనేక మాచిలలో గెలుపొంది వచ్చియుండిరి. మరియు నాలుగైదు సంవత్సరములకు పూర్వము యూరోపులో మన దేశము హాకీ ఆటగాండ్రు ప్రపంచములో అన్ని దేశముల వారిని నోడించి వచ్చిరి. ఈ సంవత్సరము కూడ అమెరికా వారిని ముప్పదిపు గటంలలో ౧౧ మార్కులు తప్పి తప్పి కొట్టి ఓడించి జయమిని ప్రమాయించగా అమెరికాలో నెవరి యద్భుత

ప్రదర్శనమును చూచిన వారందరును నేమి కన్నులనే నమ్మక వీరు యేమో గారడి (జాదూ) చేసిరని చెప్పిరి. అదేవిధముగ యూరోపు దేశమందలి రాష్ట్రముల పై మన హాకీ జట్టు అద్భుతజయమందు చున్నది.

ఈ క్రికెటు జట్టులో ముఖ్యముగా పేరొందినవారు మన ఆంధ్రసోదరుడగు నాయుడుగారు వీరేకాక ముఖ్యముగా పేర్కొన దగినవారును కలరు. కాని వీరికుండు సర్వతోముఖ ప్రావీణ్యత యేవ్వరికిని లేదని యింగ్లీషువారే పొగడి యున్నారు.

ఆంగ్లేయుల కాటలయందెంత ప్రీతియో మన కంత ప్రీతి సర్కారీ నౌకరియందే కలదు. అట్లుండియు మన వారు మన కీర్తి నిలిపినారు. మన దేశములో నికముందైనను ప్రతి పల్లెయందు కూడ వ్యాయామశాలలు, మంచి ఖేలనములు వీనియందు ప్రజలు శ్రద్ధవహించిన మనల నావరించిన పిరికితనము నిస్తేజము, నిర్వీర్యము, దౌర్బల్యము తుదకు గులాముగిరి (బానిసతనము) దాస్యమానసము శీఘ్రకాలములోనె పటాపంచలై పోవును. హిందువులు ముఖ్యముగా దీపావళి, దసర, హోలీ, జన్మాష్టమి, గణేశ చతుర్థి పండుగలలో వ్యాయామ పరీక్షలను ప్రారంభింతురని కోరుచున్నాము.

స్థానికవార్తలు

నూతన మహారాష్ట్ర పాఠశాల

సికింద్రాబాదులోనుండు మహారాష్ట్ర బాలురకొరకు ౪ సెప్టెంబరు తారీఖున ఈ పాఠశాల స్థాపితమై తత్ప్రారంభోత్సవము శ్రీరాజా ధోండీరాజ్ గారి యధ్యక్షతతో సేట్ బాబుసనొత్తమ దాసు గారి ధర్మశాలాసులమున జరుపబడినది. ఆ సందర్భమున హైదరాబాదు, సికింద్రాబాదు, లషుమలగిరి, బొల్లారములందు నివసించు మహారాష్ట్ర విద్యార్థులు, విద్యాభిమానులు దయచేసి యుండిరి. అధ్యక్ష మహాశయుని ప్రారంభోపన్యాసము తరువాత శ్రీయుతులు ధర్మవీర వామనరావు. కాశీనాథరావు వైద్య ఎం. ఏ. ఎల్. ఎల్. బి జావశేకర్ వకీలు వాకనాకర్ శాస్త్రిగార్లు సందర్భోచితముగ ప్రసంగించిరి. కార్యనిర్వాహక వర్గముపక్షమున శ్రీరామచంద్ర నాయకు ఎం. ఏ. భాస్కరుగారు గంభీరముగ నుపన్యసించి బాలుర దేహపరిశ్రమకు వలయు నేర్పాటులు చేయుటకై రెండువందల రూపాయలు విరాళమును వాగ్దాన మొనర్చిరి. జయజయ ధ్వనులతో సభముగిసెను.

సాధుశిష్యుని నిర్బంధింపబడుట

యొక హింగోలి సాధుసామిపునకు సహాస్త పర్యాయి ఉత్సవమునకు వెళ్లియుండెను. అరిగివచ్చి వచ్చుడు తన వెంబడి యొక పిల్లవానిని తెచ్చెను. ఆపిల్లవాడు గూర్ఖా దేశస్థుడు కీనకపుటందు చున్నాడు. వానిని అక్కడిపోలీసువారు గిరఫ్తారుచేసి యున్నారు.

పసుపువాన

హోంగీ తాలూకాయందు పసుపుపచ్చని వర్షముకురిసెనట. అందుచే జనులందరు విచిత్రపడి యేమిజరుగునోయని తలంచుచున్నారు.

ప్లేగు

మురమల, పాలకావ, కలంబ, మోహ, కమాల్ నాడి (అన్నియు ఉస్మానాబాదు జిల్లాలోనివి) ప్రదేశములయందు ప్లేగు యున్నదని అక్కడ చచ్చినఎలుకల పరీక్షించి డాక్టర్లు నిర్ణయించినారు.

బందోబస్తుశాఖ

బందోబస్తు శాఖవారి నాకర్ల పరీక్షలు సెప్టెంబరు ౨౩ వ తేది మొదలు ౨౯ వ తేదివరకు బందోబస్తుశాఖవారి భవనమునందు జరుపబడును.

వ్యాయామ ప్రదర్శనము

సెప్టెంబరు ౫ వ తేదిన ౭ గంటలకు బాలకర్ణాటక సంఘమువారు వ్యాయామ ప్రదర్శనమును కర్ణాటక సంఘ గణేశ మేళావారి తరఫున రసిడెన్సీ బజారులో చూపిరి.

రాయచూరు పోస్టుమాస్టరు విముదల

రాయచూరు పోస్టుమాస్టరగు శిగమోనిగారిమీద ఆఫీసు పైకములు తస్కరించిన నేరముమీద గిరఫ్తారు చేయబడి యుండెను. కాని విచారణ జరిగినపిమ్మట సెషన్సు జడ్జిగారగు ఖుర్షీదు వారిని నేరములుకొరని తీర్మానించి విముదల చేసిరి. వారి గుమాస్తాయగు వెంకప్పాగారికి ౪ నెలలు కఠిన శిక్ష విధింపబడెను. పైగా ౨౦౦ రూపాయలు జుర్మాన విధింపబడెను. ఇవ్వనిచో ౧౫ దినములు ఖైదుచేయ బడి యుండును.

లారీపల్టి కొట్టుట

మహబూబ్‌నగర్ జిల్లాయందు యొక మోటారులారీ ఇరువది మనుష్యుల కూర్చిపెట్టుకొని నారాయణపేట ప్రదేశము నకు యొక యెద్దుబండి తాకిడికొనెను. అందుచే లారీపల్టికొట్టెను. అందులోని అరుగురు ప్రయాణికులకు గొప్పగాయములు తగిలెను. మహబూబు నగరముజిల్లా అవ్వలుతాలూకుదారు అసమయమునకు అక్కడ వుండుటచే దెబ్బలు తగిలినవారిని మహబూబు నగర్‌లోని దవాఖానా చేర్పుగలిగెను. వారిప్పుడు దవాఖానాలో చికిత్సనొందు చున్నారు.

ప్రాణత్యాగము

నాంపల్లియందలి యొక సాహుకారుయను న్యాపారకుడు అప్పుల బాధలను తట్టుకొనలేక గొంతుకోసికొని మరణించెను.

కర్ణాటక ఆపరేట్వి మహాసభ

పైసభ యాదగిరియందు రాజబహద్దూరు వెంకటరామారెడ్డిగారి అధ్యక్షతక్రింద సెప్టెంబరు ౨౬, ౨౭ వ తేదీల యందు జరుగును. నవాబు హైదర్ నవాజ్‌జంగు బహద్దూరువారు మహాసభను ప్రారంభించెదరు.

నల్లగొండ తాలూకుదారు

మాల్వీ గులాం మహమ్మద్ నేరుగారు నల్లగొండ తాలూకుదారు పదవిని స్వీకరించిరి. వీరింతకు ముందు సెలవుపైన వెళ్లియుండిరి.

పూర్వాచల్లరులు

భూబ్బాయందలి మనీమనకు దేవాలయము నసమీపములో కగొప్ప గోపను పర్యాయదువారు కట్టుచున్నారట.

అక్కడ జరిగిన భాజీపెరతుల ప్రగాసను ఖర్చుకు ౧ జన్మటికిని హిందూమహమ్మదీయ కలహాములు జరుగుటకు టక్క యిట్లు కట్టబడుచున్నదని తెలియుచున్నది.

స్త్రీదర్శనసభ

స్త్రీదర్శ మహాసభ సెప్టెంబరు ౨౯, ౩౦ తేదీలయం (౨౪, ౨౫ ఆబాను) న జరుగనున్నదని తెలియుచున్నది. జనార్దనరావు దేశాయిగారు, భాస్కర శంకరరావు బ్రాహ్మంకరుగారు కార్య నిర్వాహక సభకు సభ్యులు చేర్చుకొనబడిరి.

గణేశమేల

తుల్జాభవానిసభ (ధూల్ పేట) వారు గణేశమేల సందర్భమున శ్రీయుతులు వామన్ నాయకుగారు, శ్రీ. రామచంద్ర నాయకుగారును, బాలకృష్ణ రావుగారును ఉపన్యాసము లొసగిరి. రామచంద్ర నాయకుగారు. గణేశమేలా కొరకు తమనుండి ప్రతి సంవత్సరము ౨౫ రూప్యములు బహుమాన మిచ్చెదరని తెలిపిరి.

హైదరాబాదు గవర్నమెంటు వార్తలు

ఉస్మానియా విశ్వవిద్యాలయమందు విద్యార్థియైన మహమ్మదుగారు యమ్. యస్. సి తుదిపరీక్షకై సమర్పించిన పరిశోధన వ్యాసము (థీసిసు) గురించిన నివేదికలోని లాహోరు రసాయన పరిశోధనాలయపు డైరెక్టరుగారును అవిశ్వవిద్యాలయమునందే ప్రొఫెసరుగారు అగు డాక్టరు భట్నగరుగారు విద్యార్థియొక్క పరిశోధ నాకౌశలమును పరిశ్రమను విశేషముగా కొనియాడుచు, ౧౦౦ కి ౫౫ మార్కులీయ దగినదని నుడువుచున్నారు.

ఈమధ్య, సర్కారువారు యితర ప్రదేశములనుండియా లైన సరకులు నిజాంరాజ్యములోనికి రానుండునటుల రక్షణ సుంకమును విధింపనగులకు, ఆక్షేపణలు వెలువడినవి. సర్కారువారు ఈ విషయమై ఏమియు చేయజాలరు. ౧౯౦౨ వ సంవత్సరములో యిండియా దొరతనమువారితో ఏర్పరుచు కొన్నసంధి హైదరాబాదు సంస్థానమువారు వారిరాజ్యము నుండి బయటికి పోవునట్టిగాని లేక యితర ప్రదేశములనుండి వారి రాజ్యములోనికి వచ్చునట్టిగాని వస్తువులపై ౧౦౦ కి ౫ కంటె ఎక్కువ సుంకము విధింపరాదని నియమించుచున్నది. ఇంతకాలమువరకు వసూలుచేయబడిన సుంకములు రాజ్యము నకు ఆదాయము రాగలందులకేగాని రాజ్యములోని ప్రరిశ్రమాభివృద్ధికొరకుగాదు, అయినను యీసంధ్య మువారక్ పద్మా మచే నియమించ బడిన టారిఫ్ బోర్డువారు ఉన్నట్టియున్న మరేట్లలో అనేక మార్పులు చేసినారు. ఈరేట్లు కొంతకాలమునుండి అమలులో నున్నవి. ఇటీవల వెలువడిన యీ సంవత్సరపు వ్యాపార నివేదికను పరిశీలించినచో యీ మార్పు వలన మారెట్లవలన నూలుకొట్టెల వ్యాపారము ౧౩౪౬ వ ఫసలీలో ౧౪ లక్షల ౨ వేలనుండి ౧౩౪౫ వ ఫసలీలో ౧౭ లక్షల ౬౦ వేలకు హెచ్చినదని తెలియగలదు. ఇట్లు లాభమేగల్గినది. ఇంకనుకొన్ని మార్పులను చేయవలెను. వాటిని సర్కారువారు శ్రద్ధతో విచారించుచునేయున్నారు.

కార్ఖానాలు, బాయిలర్లు విచారించు శాఖవారి నివేదిక

౧౩౪౦ వ ఫసలీలో వ్యాపార నష్టమువలన కొన్ని కార్ఖానాలను మూసివేయుటవలన అన్నిటిని అధికారులు పరీక్ష చేయుటకు వీలులేకపోయినవి.

పరీక్షించిన వాటిలో హైదరాబాదులోని సిగరెట్లు, అగ్గిపుల్లలు మొదలగు వస్తువులను తయారుచేయు శాలలలో పసివాండ్రను పనిచేయుటకై ఏర్పరుచుకొను వాడుక తగ్గినది. ఆడువాండ్రను రాత్రిపూట పనిచేయించుటయే లేదు. మరి కూలీల విషయములో కొన్ని ప్రాసిక్యూషనులు జరిగితేగాని ఎక్కువ కాలము పనిచేయించుట పూర్తిగాతగ్గదు. యంత్రశాలలలో ఆరోగ్య పరిస్థితులు చక్కబడుటకుగూడ కొన్ని ప్రాసిక్యూషన్లు అవసరము.

ప్రధాన యిన్స్పెక్టరుగారు కూలీల రక్షణకై బ్రిటిషు యిండియాలో నున్నటువంటి ఒకశాసనము ఇచ్చటకూడ ఉండవలెనను చున్నారు.

బాయిలర్లను పరీక్షించుటలోని కష్టములన్నియు నక్కగా తెలిసినందున యికమీదట ప్రభుత్వమువారు బాయిలర్లనన్నిటిని సంవత్సరమున కొకసారియైన పరీక్షచేయగలరు.

ఈబాయిలర్లవలన ౧౩౪౦ లో రెండు మాత్రదమములు మాత్రమేకలిగినవి. ఒక దానివలన నలుగురు చచ్చినారు. ఇది ముఖ్యముగా విచారింప దగినదగుటచే కమీషనరుగారు విచారించి నివేదనపంపి యున్నారు.

క్రొత్త బాయిలరు శాసనమును శాసనసభవారుఒప్పుకొనినారు. అది త్వరలో అమలునకు తేబడగలదు.

ఆరోగ్యశాఖోపన్యాసములు

ప్లేగు శాఖాపక్షమున దిగువ ప్రదేశములయందు నిర్ణీత తేదీలలో ప్లేగు, కలరా, మలేరియా వ్యాధుల గూర్చియు సాయంకాలము ౬ గంటలకు యిక్షిణీదీపముల ద్వారా ఉపన్యాసము లొసగుటకు ఏర్పాటు చేయబడినది:

౧ సుల్తాన్ షాహీ	౧౧ అబాను	శుక్రవారము	
౨ మహారాజా బహద్దరు మోటారుఖానా (లాల్ దర్వాజ లోపల)	౧౩ ,,	ఆది	,,
౩ లాలాగంజ (గౌలీపురం దర్వాజా వెలుపల)	౧౫ ,,	మంగళ	,,
౪ ఛాపునిహాజర్ గ్యాట్ (తోష్ఖానా) గౌలీపురం దర్వాజ వెలుపల	౧౭ ,,	గురు	,,
౫ మాతాదరీచా	౧౮ ,,	శుక్ర	,,
౬ యాఖుత్ పురబజారు	౨౦ ,,	ఆది	,,
౭ బ్రాహ్మణవాడి (యాఖుత్ పుర వెలుపల)	౨౨ ,,	మంగళ	,,
౮ శేరూజంగ్ బెల్లిపురం	౨౪ ,,	గురు	,,
౯ నవాబు దూలాఖాన్ బహద్దరు దేవిడీ (పంచల్ గూడెం)	౨౫ ,,	శుక్ర	,,
౧౦ కట్టల్ గూడ	౨౭ ,,	ఆది	,,
౧౧ నవాబు షర్యారు జంగ్ బహద్దరు దేవిడీ (చంచల్ గూడ)	౨౯ ,,	మంగళ	,,

కాంగ్రెసు వర్తమానము

వలంటీర్ల అరెస్టు

చీఫ్ ప్రెసిడెన్సి మేజిస్ట్రేటుగారి కోర్టుమీద కాంగ్రెసుపతాకమును కట్ట ప్రయత్నించి వందలకు ఇద్దరు కాంగ్రెసువలంటీర్లు అరెస్టు చేయబడిరి.

కాంగ్రెసుయొక్క రహస్య మందిరముమీద పోలీసువారు దాడిసలిపి ఆ యింటియందున్న సామానులన్నియు పట్టుకొనిపోయిరి. ౧౯ మంది అరెస్టయిరి.

వివిధవార్తలు

బ్రాహ్మణులు పంచముల పాద సేవ చేయుట

రత్నగిరియందు గణేశ మేళా జరిగెను అందు బ్రాహ్మణులు తమ మేళాల తీసుకొని వెళ్లిరి. తరువాత రత్నగిరి మునిసిపల్ సంఘసభ్యుడగు నొక పంచమ కులస్థుడుగూడ నొక మేళాను తీసుకొనివెళ్లెను. తక్కిన మేళాలవారికి జరిపిన మర్యాదలన్నియు వీరికిగూడ జరిపిరి. బ్రాహ్మణులు వారికి పూలహారములువేసి వారి పాదములకు వంగి నమస్కరించిరి. తరువాత వారిని పతితపావన దేవాలయములోనికి వెళ్లి స్వహస్తముచే దేవుని పూజచేయనిచ్చిరి. ఈ విషయముల నన్నిటను చూచిన యొక పూనా పంచముడు రత్నగిరి పూనాకన్న సంఘ సంస్కారమందు ముందుకు నడచినదనియు తెలిపిరి. పూర్వము రత్నగిరి సనాతన ధర్మాచారిణులకు ఆటపట్టు యుండెను.

నైజామురాజ్యమందు చెరకుపైరు

ఇప్పుడు జరుగుచుండు సంవత్సరములో ౩౪,౯౯౩ ఎకరాలు చెరకుపైరు వేసియున్నారు. ఈ మొత్తము రాజ్యమందుండు అన్నితాలూకాల అధికారుల సిద్ధమండి తెప్పించిన లెక్కల నాధారముగా గౌ. స్టేటిస్టిక్స్ డైరెక్టరుగారు ప్రకటించినది ఇదే. గడచిన సంవత్సరమందు ౨౮,౫౩౫ ఎకరాలుగ నుండినది. మొత్తముమీద సకాలములో చెరకుపైరు వేసినట్లు ను పైరుచక్కగాపెరుగుచున్నట్లును తెలియుచున్నది.

"నిరుద్యోగ సమస్య"

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి ఉపన్యాసము

బెంగుళూరు, సెప్టెంబరు [illegible] —

మనలో స్వభావసిద్ధమైన పెక్కు సుగుణము లున్నవి. చీనాదేశము తప్ప ప్రపంచమునందు [illegible] రాష్ట్రములో లేకున్న మానవశక్తి భారత దేశమునందు [illegible]. నిరుద్యోగ పరిష్కారమునకు రాజకీయ స్వాతంత్ర్యము అత్యావశ్యకము. రాజకీయ విముక్తి లేక ఎట్టి అభివృద్ధి చిన్నదైనను కొనసాగదు. దేశములో సంపూర్ణ స్వాతంత్ర్యము [illegible] వచ్చుట అనేక [illegible] మన దేశమునకు [illegible]. పైవాక్యములతో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు మైసూరు విశ్వవిద్యాలయ సంఘమువారి యాజమాన్యమున నిన్న సాయంత్రము [illegible] నిరుద్యోగ సమస్యను [illegible] ఉపన్యాసము గావించిరి. మైసూరు విశ్వవిద్యాలయపు ఉపాధ్యక్షులగు డా॥ [illegible] మెట్ కాఫ్ గారు అధ్యక్షతను వహించియుండిరి.

ప్రప్రథమమున సర్ విశ్వేశ్వరయ్యగారు, సంఘము వారికి తమ కృతజ్ఞతలను తెల్పుచు, భారతదేశపు విశ్వవిద్యాలయములందు, వందలకొలది పట్టభద్రులు ప్రతి సంవత్సరము తయారగు చున్నారనియు. దీనితోపాటు ప్రపంచములో జనాభాసంఖ్య విపరీతముగా పెరిగి జీవనోపాయమునకు తీవ్రమైన పోటీలేర్పడి మానవ జీవితమే ఒక నొప్పిచిక్కుగా పరిణమించినదనుచెప్పిరి. ఉపన్యాసమును కొనసాగించుచు ఇట్లు చెప్పిరి. దేశమునందు నిరుద్యోగము, [illegible] ఏదేని దీర్ఘకాల [illegible] చూచినను, విపరీతావస్థ పరిణమించి, మాతృకి చాలా కష్టమైన సమయ మనుటయతిశయోక్తి కానేరదు. విద్యార్థి వర్గమునకు ప్రతి సంవత్సరము వందలకొలది ప్రజలు [illegible] పరిస్థితులలో ప్రవేశించుచున్నారు. ఇట్టి క్లిష్టసమస్యను పరిష్కరించుటకు అన్ని దేశములవారు ముఖ్యకర్తవ్యము నిరుద్యోగమునకు ముఖ్యముగా మూడు కారణము లున్నవి. మొదటిది [illegible] అనేక మాంద్య మేర్పడుటకు పెక్కు కారణము లున్నవి. [illegible] ప్రపంచమునందు గొప్ప [illegible]. [illegible] ఇది ప్రథమకారణముగ నున్నది. రెండవది యుద్ధపు [illegible] ప్రభుత్వములు, [illegible] మహాసంగ్రామము [illegible]. [illegible] అంతర్జాతీయ వ్యాపారము విపరీతావస్థ [illegible] మాంద్యము [illegible]. పై అంశములన్నియు నిరుద్యోగ సమస్యను మరింత పెంచి ప్రస్తుత పరిస్థితి యేర్పడినది. అందుచే నిరుద్యోగ సమస్యా నివారణమునకు మూడు త్రోవలు గనుపించును. మొదటిది దేశమంతయు [illegible] పనులు అభివృద్ధి పొంది [illegible] భాగ్యము చేకూరవలెను. రెండవది పారిశ్రామిక శిక్షణ మేర్పడవలెను. దీనితో గ్రామ పునరుద్ధరణము ముఖ్యావసరము [illegible] అభివృద్ధి చేయు [illegible] మన దేశపు దరిద్రావస్థ తొలగిపోవును. అందుచే దేశాభిమానులు నిరుద్యోగ [illegible] సంఘమునుండి సాధ్యమైనంత వరకు తొలగింపవలెను. నా ఉపన్యాసమునందు పెక్కు [illegible] ముందు పెట్టినాను. దేశాభిమానులు అట్టి సలహాలను [illegible] పెట్టవలెను.

బొంబాయి రాజధాని

ఆగష్టు ౨౭వ తేదితో అంతమైన వారమున [illegible] మందికి కలరా [illegible] మంది చచ్చినారు [illegible] మందికి [illegible] చేయబడినవి ఈ వారమున వేసిన కలరా [illegible] మొత్తము [illegible] రాజధానిలో [illegible] మందికి [illegible] [illegible] చచ్చినారు. ఈవారమున వేసిన [illegible] మొత్తము [illegible] మంది బాధపడినారు. [illegible] మంది చచ్చినారు ఇంకను [illegible] జిల్లాలలో [illegible] మంది బాధపడినారు. బొంబాయినగరములో ౧ [illegible] చేయబడెను. [illegible] రాజధాని యందప్పుడప్పుడు కొంచెము [illegible] యున్నట్లు తెలియుచున్నది.

[illegible] గారి ప్రకటనము

[illegible] శ్రీ [illegible] ప్రభుత్వ [illegible] గావింపవలెను తప్పదని [illegible] గారు [illegible] సభలో ప్రకటించిరి. [illegible] త్యాగము [illegible] ఉండవలెనని [illegible] చెప్పుదిగ [illegible] పరిశోధనము [illegible] గారు నుడివిరి

డి వెలెరాగారు

డి వెలెరాగారు ఇంగ్లాండు దేశమునకు [illegible] లొంగవని పలికెను. ఈ విషయమై వారు [illegible] సమర్థించిరి. అక్కడ [illegible] .. మనము యింగ్లాండుతో యుద్ధముచేసి మన హక్కుల [illegible] వలసియున్నది. ఇంగ్లీషువారు ఉత్తమాటలకు లొంగరు కొట్టి మనదేశము తగు త్యాగమునకు సిద్ధపడియుండవలసి యున్నది.

లంకాషైరులో కలత

లంకాషైరు మాడిమిల్లులలో మాలు [illegible] జీతములు [illegible] పెన్సులను తగ్గించినారు పని వాండ్లు [illegible] పని నాపవలయునని 100 కి 75 వోట్లతో తీర్మానించినారు.

నేతపనివారిసంఘము, మిల్లు యజమానులును లేబరుమంత్రి తీర్మానము చేసినచో [illegible] వహించుటకు సమ్మతించుచునే యున్నారు.

టర్కీలో వర్తకులవారి గెలుపు

టర్కీలో [illegible] ఎగుమతులను గురించిన [illegible] రాజ్యపురుషుల్లో తగ్గించు మంత్రిగారు రాజీనామా నియ్యవలసివచ్చెను. అంతట [illegible] నిర్బంధమును మార్చుచు టర్కీలో ప్రసిద్ధుడగు [illegible] జెలాల్ బేగారిని [illegible] మంత్రిగా నియమించిరి.

జపానుకు యుద్ధసామగ్రి పోకూడదు

లండను ప్రేడ్ యూనియను కాంగ్రెసువారు [illegible] చేదిన జపానుకు [illegible] యుద్ధసామగ్రి పోకుండు [illegible] కట్టుబాటులో [illegible] ప్రేడ్ యూనియను అంతర్జాతీయ ఫెడరేషను [illegible] తెలుపునదేశముగల ఒక తీర్మానమును [illegible]. ఈసమావేశ ప్రేడ్ యూనియనులు వ్యాపారమును నిర్బంధించుచున్నవి యనుపేరును సంపాదించుకొనుచున్న సభలో కొందరు ఆక్షేపించిరి. దీని యుద్దేశము జపానుకు చైనా యుద్ధమును జరుగనిచ్చుటకు [illegible] తీర్మానం తెచ్చినవారు సమర్థించిరి. [illegible] ఏమియు [illegible].

సంస్థానాధిపతుల సభ

[illegible] గారు [illegible] సంస్థానాధిపతులను [illegible] ఫెడరేషను [illegible] ఆలోచించుటకు [illegible] కలిసికొనినారు.

యస్. [illegible] గారు [illegible] మంత్రిగా [illegible] మంత్రి [illegible] యున్నారు.

పల్లెటూరి ప్రజల నివేదనము

కొయ్యలకొండ

ఒకవిలేఖరి,

పశ్చిమాంధ్రరాష్ట్రమునఁ జేరెన్నికగన్న దుర్గములలో కొయ్యలకొండదుర్గమొకటి. నిజాము ప్రారతనమువారు అచటిశాసనమును ప్రకటించి మహోపకారము గావించిరి. అచటి దృశ్యములు దుర్గములు వానివివరములను భారతిలో తత్సంపాదకులు వివరించిరి. ఇందుచేఁ గొయ్యలకొండ పేరు నేటికిసువిదితమైయుండును.

కొయ్యలకొండ ప్రసిద్ధితెలియకకొందరు కొన్ని తావుల దీని ప్రసక్తి వచ్చినపుడెల్ల కోయిలకొండ యని దిద్దుచువచ్చిరి. అందుచేలేనిప్రశస్తి (కమ్మాలు మండలములోని కొయ్యలకొండ తలపైబడినది. ఇప్పటికైన నీభిన్నస్థలముల ప్రసిద్ధిబెఱుంగ నవకాశములభించుట సంతోషకరము. కుతుబుషాహ కొయ్యలకొండను జయించినటులఁ దపతీ సంవరణోపాఖ్యానమున నీ క్రిందివిధముగాఁ జెప్పఁబడెను.

సీ. పడమటను సవాయి జనవనిగా జేసి
యచట కొయ్యలకొండఁనావరింప.

కొయ్యలకొండ ముట్టడిసందర్భమున జరిగిన ఘోరసంగరమున కుతుబుషాహ ప్రణగాత్రుఁడై పరూపియయ్యెనని లక్ష్మణరావు పంతులువారు మహమ్మదీయమహాయుగములో వ్రాసిరి. దీనిచే కొయ్యలకొండప్రసిద్ధదుర్గమని గ్రహింపవచ్చును. కుతుబ్ షాహ ఈదుర్గమును స్వాధీనపఱచుకొని గోలకొండకుఁబోయినను తనేనుగా నిచటవిప్లవములు జరుగుచుండ దృఢచేరాబోలు తనపట్టాభిషేకమునకుముందు ఇబ్రహీము కుతుబ్ షా క్రీ. శ. ౧౫౫౦లో నిచటిపౌరులు తానుగలసిమెలసియుండుటకు నొడంబడికగానుండుటకై యొకశాసనము వ్రాయించెను. ఇది తెనుగుభాషలో నుండుటయు ఇబ్రహీము కుతుబుషా ఆంధ్రవాఙ్మయము నభిమానించుటయు నాతనియాంధ్రాభిరతికి దార్కాణగాఁగలదు. ఆంధ్రులు పరిపాలించు కాలమున నిచటగల చారిత్రక చిహ్నములు శాసనములు అంతరించినవి.

కొయ్యలకొండదుర్గము మహబూబునగరునకు ౧౮ మైళ్లదూరమున నున్నది. ప్రకృతిసుందరములగు అడవులదాటి గ్రామమునకుఁ జేరినగాని దుర్గము గోచరింపదు. దుర్గమునకు వరుసగా నాలుగు ద్వారములుకలవు. మొదటిద్వారముచెంతనే ప్రకృతిశాసనమొక సమస్థలమునందున్నది. మొదటి ద్వారము నేటికిని దృఢముగనున్నది. దీనికిచేరువలో పీర్ల పంజాగలదు. ప్రతిసంవత్సరమిందు మహోత్సవముగా పీర్లపండుగజరుగును. ప్రతిద్వారముచెంతను బలమైనబురుజులు జలాశయములు గలవు. ఆనాటిరాజుల సర్వస్వమునకును నెలవగు నాలుగవద్వారమునకుఁ బైభాగమునఁ బ్రాచీన రాజమందిరశిథిలములు మందుకోట్లు జలాశయములు విహారమందిరములుగలవు. ఇటనుండి చుట్టును పదిపండ్రెండు మైళ్లదూరములో నెవరున్నది పరిశీలింపవచ్చును. కొండపయిభాగల గుహలలోఁ గొన్నింట దేవళములుగలవు. మఱికొన్ని ముట్టడిలో రాజకాంత లాత్మహత్య లొనర్చుకొన్న తావులు. కొన్ని ఋషివాటికలుగ స్థానికులు పేర్కొనుచున్నారు, భువనగిరి దుర్గమునందువలె నిందును పైనున్నదొనలు నిండినపిదప జలము క్రమక్రమముగా కుండ క్రిందిదొనలకువచ్చునటుల కాలువలేర్పఱుపఁబడియున్నవి.

ఈదుర్గము నేలిన సవాయిజనవని వివరములెఱుంగరావు. నేటికిని ఇచటిస్థానికులు జనవభూపాలుఁడు వెలమవీరుఁడనియు ముట్టడిలో నీవంశము అంతరించెననియుఁ జెప్పుదురు. ఇపుడీగ్రామము లో చాలాభాగము పాడుపడుటచే నిదియొక పల్లెగామాఱినది. చుట్టు నెంతదూరమేగినను గ్రామచిహ్నములు గోచరించుట విస్మృతికి దృష్టాంతము. ఇచటి పౌరుఁడును భాషాభిమానియు కీర్తిశేషులునగు శ్రీనివాసశర్మగారు ఆశాపాశమను నవల రచించి దానిపీఠికలో నిచటి చరిత్రాంశముల దుస్థితినిటులవర్ణించినారు.

"స్వగ్రామాభిమానమున పాడుపడియున్న ఈ దుర్గముపైని చిరకాలము వెదకివెదకి కొన్ని శిలాశాసనములు గాంచగలిగితి. మఱికొన్ని శిలాశాసనములు దుర్గము తురుష్కులకు స్వాధీనమైన తరువాత భిన్నముచేయఁబడి బావులకు ఱాతిదరులలోఁ జేర్పఁబడినవి. మఱికొన్ని బావులపయి బోరించి నీళ్లుచేదుటకై సొరవలుగా వాడఁబడుచున్నవి. మఱికొన్ని—అరుగులుగా కట్టబడినవి. నాటుసం॥ భాద్రపద శు॥ ౧౪.

మేము పరిశీలించునాటికి నాశనమైపోఁగా నవిగూడ జూపువారలేకపోయిరి. పదునేడు పదునారు శతాబ్దములలో నీదుర్గము మహావైభవము ననుభవించినది. నిర్మాణక్రమమును బట్టిచూడ పదునాలుగవ శతాబ్దముకంటె నీదుర్గము ప్రాచీనమైనదికాదని చెప్పవచ్చును. పూర్వప్రశస్తిదెలుపు కోనేరులు బావులు దేవళములు గ్రామమునకన్ని వైపులగలవు. ఈమండలములోని యన్నిభాగములనుండి యన్ని మతములకుఁ జెందిన అసంఖ్యాకప్రజలు పీర్లపండుగలో మహోత్సవముతో పాల్గొందురు. అవినన్నియు బూర్వమహోన్నతదశ స్మరింపఁజేయును. ఇంకనిచటి పరిశోధన మవసరము.

శ్రీ దేశోద్ధారక ఆంధ్ర భాషానిలయము కుక్కునూరు

(పాల్వంచ సంస్థానము)

శ్రీ కృష్ణజయంతి

నిలయపోషకులగు శ్రీశర్మగారు గ్రంథాలయమున శ్రీ కృష్ణజయంతిని జరిపి పురాణకాలక్షేప మొనరించి ఫలహారములొసంగిరి.

గణేశచతుర్థిసభాసమావేశము

శ్రీ శర్మగారు ఉమంపాదర్శిశిష్యబృందముతో ప్రాతఃకాలమున విఘ్నేశ్వరపూజ గావించిరి. సాయంకాల మొక సభసమావేశపరుపబడెను. గ్రామస్థులెల్లరు పాల్గొనిరి. శ్రీశర్మగారుశమంతకోపాఖ్యానమును పురాణకాలక్షేప మొనరించిరి. సభ్యులెల్లరు చందనతాంబూల ఫలహారాదులచే సత్కరింపబడిరి.

విశేషములు

కొకరపర్తి సరస్వతీ గ్రంథమాల వారు ౨౫ గ్రంథములు నుచితముగా నొసంగిరి. పత్రికాధిపతులు దేశసేవ ఆంధ్రసరస్వతి ప్రారంభవిద్య ఉచితముగా పంపుచున్నారు. నరసకవిశేఖరులు వివిధభాషావిశారదులు జనాబ్ ఉమర్ అలీషా కవిగారిసాంధతమునకు విద్యేవి మాప్రయత్నముల ప్రోత్సహించెదమని సందేశము నొసంగుచు తమగ్రంథసహాయమును వాగ్దానముచేసిరి. ఇంకను బ్రహ్మశ్రీ విద్యాక సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారును కొండవపాటి గోల్కొండ పత్రికా కార్యాలయములోని శ్రీ అదిరాజు సత్యనారాయణరావుగారును. గ్రంథసహాయమునుచేయ నుద్యుక్తులై యున్నారు వీరలకెల్లరకు మాకృతజ్ఞతాభివందనముల తెలియచేయుచున్నాము.

మహాదేవపురము

ఇది కరీంనగర మండలములోచేరిన సరిహద్దు గౌతమీ నదితీరస్థలము పూర్వము తాలుకా ముఖ్యస్థానము గానుండెను గాని ప్రస్తుత మీనామమున తాలుకాపేరున్నను ముఖ్యస్థానముమాత్రము మంత్రపురి (మంథెన్ని)యై యున్నది. మన్నితత్రితాలుకాను కొసనున్నది తాలుకాయంతయు ౬౪ మైళ్ల వైశాల్యము నిడివిగా తూర్పుభాగమందున్నది. నిజముగా మహాదేవపురమే. తాలుకాకేంద్రమందుండుటచే కేంద్రస్థానము గాపునర్నిర్మాణ మొనర్చిన కాలపరిస్థితుల ననుసరించి ప్రజకమితసౌఖ్య మలవడగలదని నివేదించుట కానందించుచున్నాను. వరంగిరిశుఁ సెను చాళుక్యవంశమని రాజ్యపరిపాలనమగు చాళుక్యశిలాశాసనములో వలరారు కాళేశ్వరమునకు కనకదూరమున పశ్చిమమున నితాలుకాలోనే నొప్పుచున్నది. చరిత్రాత్మకమగు శూర్పణఖ నాసికాచ్ఛేదన మొనర్పఁబడిన పస్తరుద్రమాంతముచటతో సమాప్తమొందుచున్నది. ౧౨౨౪ సంవత్సరమున ఓరుగల్లు రుద్రమదేవి శివమఠాచార్యుడగు విశ్వేశ్వరశంభువను అగ్రహారముగా నొసంగిన మందిరగ్రామమే యిదియని నిరూపించుటకు నిచటగల శిథిలమందిర వాసుతటాకమును, మందిరపర్వతమును, నామమాత్రావశిష్టములగు గ్రామచిహ్నములే ప్రబలసాక్ష్యములు. ఐన మహాదేవపురమని పేరు విశ్వేశ్వరశంభువు తన ఇష్టపేరుగా మార్చిపెట్టినట్లు తోచుచున్నది.

ప్రతాపగిరియును పేటసలమందొక కోటకలదు

పరిశుభ్రత

గ్రామపరిశుభ్రత అసహ్యకరముగా నున్నది ఖ్యాతిగల అధికారము చేతలేగల మౌల్వీహకీం మొహమ్మదు యూసుఫ్ గారికి దేశీయప్రజలపై యభిమానము లేకపోలేదు. యూనానివైద్య పరిశుభ్రముగను విరోధకరపోట్లచే నెండి యుండినని మాత్రమున నన్నిజాలకు పైయధికారులు ఇది మాకువలె తెలిసికొనకపోవరుగదా?

రాకపోకలు

ఖానసురేంజరుగారు తమ అసిస్టెంటుతోను హకీం మొహమ్మదుయూసుఫుగారితో కాళేశ్వరము పర్యటనార్థము మొన్న వచ్చిరి.

పోలీసు అమీనుగారు పర్యటనలో నున్నట్లు తెలియుచున్నది.

ఓరుగల్లు సంఘసంస్థాపకాల సభ్యులును ముక్తిదాతలగు శ్రీశ్రీశ్రీ రాజావేంకటజగన్నాథరావు ముల్లిగారు నిన్నటి పర్యటనముండెనచ్చిరి.

పంటలు

నర్సాలనదీయున్నని ఈగ్రామమునకగల ౧౫ చెఱువులు పటపనుండి తెగిపోవుటచే సస్యములు నశించుటకు ప్రజలు దుర్భరజీవితము గడుపుచున్నారు.

లోకల్ పంచు

ఈ తావారును పిగ్రామముస్వామంగడి మునీమా వచ్చిన దెలంగణలో సహాయాలుముండు పిటిప్రవాహమునాకు ప్రజలకాయుబారోగ్య భాగ్యము లక్షింపజేయుచున్నారు! ప్రజలు మొఱ పెట్టుచున్నగదా?

జాబులు

ఒక ఆంధ్రసోదరుని స్త్రీవిద్యాభిమానము

పెదవ వాస్తవ్యులగు నొక ఆంధ్ర సోదరుడు బాలికల ఉన్నత పాఠశాల (రెసిడెన్సి బజారు) యొక్క యుపయోగార్థము రెండువందలు మేజాలు, ౫ మంచిబెత్తపు కురిచీలు (అన్నిక్రొత్తవి) పంపి తమ స్త్రీ విద్యాభిమానము ప్రకటించియున్నారు. తమ పేరు ప్రకటింపవలదని కోరుటచే ఈ దాతయొక్క యౌదార్యము కృతజ్ఞతతో కృతముగ ప్రకాశించుచున్నది.

సురవరము ప్రతాపరెడ్డి,
మా. హనుమంతరావు,
కేంద్రసంఘ కార్యదర్శులు

ఆర్షశాఖ

అయ్యా!

మీ పత్రికలో కొంతకాలము క్రింద ఆర్షశాఖవారి విషయమై వ్రాసియుంటిరి. ఆర్షశాఖవారు (అనగా ఆసారిఖ దీమా) వారి రాష్ట్రములోనుండు ఆంధ్రకర్ణాటక సంస్కృత శాసనముల విషయమై ఏదాదికొక శాసనమైన ప్రకటించినట్లు కానరాదు. శాసన ప్రతులైనను సంపాదించినట్లు కానరాదు. సంవత్సరము ౧౦౦౦ రూపాయీలు మాత్రమే ఖర్చుపెట్టిన ౩౦౦ శాసనముల ప్రతుల తీయవచ్చును. నాకు ౧౦౦౦ రూపాయలు జీతము. ౫౦౦ రూపాయలు గురుకు, అచ్చుకాగితము, ఖర్చులకిచ్చిన ౩౬౦ శాసనముల ప్రతులను ఒక సంవత్సరము కాలములో మీ ఆర్షశాఖవారికి తీసియియ్యగలను. మన రాష్ట్రములో నా అంచాజాలో సుమారు ౩౫౦ వేలకిలా శాసనములున్నవి. నుండవచ్చును. ఎక్కువయుండిన ఆశ్చర్యము లేదు.

ఇట్లు
— లజధేను

తృతీయాంధ్రసభ

అయ్యా!

పైసభ ముచ్చట్లను గురించిన పత్రి వ్యవహారములను ప్రజలకు దెలుపుటలో బెంచుగారి సెలవేమిటో నాకర్థముగాలేదు. ఈ వ్యవహారమంతయు పద్దులోనిదా? లేక సీక్రెట్ సంబంధమా? సెలవిచ్చినచో లేనిచో ఇయ్యకుండిన ఏకారణము లచెలి నియ్యలేను. ఈ రెండుమాటలను తెలుపుటకేల యాలస్యమేల? ఈ చిదంబర రహస్యమేమిటి?

ఇట్లు
✓ చిదంబరము

శింగీతము బాలరాజుగారు పోలీసుకస్టడీలో నుంచబడుట

సికింద్రాబాదులో వైశ్యులలోని వితంతూద్వాహ వాదులను కులమునుండి వెలిబెట్టించుటకై ప్రచారము సలుపుటకుగాను సనాతనధర్మీయులైన వైశ్యులచే స్థాపించబడిన శ్రీ వైశ్యసేవాసంఘమునకు ముఖ్యకార్యదర్శులును వితంతూ వివాహముల నిర్మూలింపజేయ బద్ధకంకణులైయున్న సనాతన ధర్మాభిమానియునైన కంచరబజారులోని యుత్సాహి పాత్రిలవర్తకులు లాలాగుడిబజారు నివాసులునగు శింగీతము బాలరాజుగారు వతీయా రుగురు సహచరులతోసహా బాలాకొండ మనుండి లాలాగుడిలో జరుగుచున్న దొంగతనములకు జవాబుదారులను నేరముపై గతసోమవారము ౫వ సెప్టెంబరు ౧౯౩౨ నాడు రైల్వేమేజిస్ట్రేటులగు P J అండర్సన్ దొరగారి యొద్దకు రైల్వేడిటెక్టివు యిన్స్పెక్టర్ బుర్హానుద్దీన్ గారికి విచారణకై కొని తేవడి ౧౯వ తేదీ విచారించుటకుగాను పోలీసు కస్టడీలో నుంచబడిరి డిటెక్టివు యిన్స్పెక్టరుగారు యీవిషయములో నింకను పరిశోధించుచున్నారు.

ఇట్లు
సికింద్రాబాదువిలేఖరి

నూతన శాసనము

భూములు కుదువపెట్టుట, మరియు విక్రయముచేయు విషయములో నూతనముగా అవ్వల్ తాలూక్దారుగారల కధికారమునిచ్చు శాసనము బాబెహుకూమత్ నుండి వెలువడనున్నదని "గోలకొండపత్రిక"లో తప్ప నితరపత్రికలో నిదివరకు ప్రకటించినది చూడక పోతిని అదినిజముండిన ప్రకటించెదరని నమ్మికయే.

దాదాపు గత పదిపన్నెండు సంవత్సరముల క్రిందట ఫౌజ్దారీకోర్టువారి విచారణాధికారము మాల్ అధికారులకు కలిగియుండెను. అట్టియధికారము మార్చి నూతనముగా న్యాయశాఖల నేర్పాటులుచేసి వీరలకా యధికారము నిచ్చుట కారణములను నిదానించిచూడగా వాది ప్రతివాదులయొక్క ఆఘోరమైన కష్టములు మాల్ అధికారులయొక్క సంచారము (దౌరా)ల వలన సంభవించినవి యని కనిపెట్టియే ఏర్పాటులుచేసినటుల తోచుచున్నది. ఈవిషయమై యందరికి తెలిసియున్నదే నే చెప్పనక్కరలేదు. ఉన్నత దొరలు ఎంతమాత్రమైన యోచింపక, ప్రజల కష్టములను కనిపెట్టక అట్టిశాసనములను చెల్లించుట ప్రజలయొక్క దురదృష్టములు తప్ప మరేమియు లాభములు కానబడవు.

మాయందరికి నేదొరలకై నధికారమునుండిన సమానమే అయితే న్యాయాధిపతిగారల స్థైర్యము (ముస్తకిర్) నొకచోట నుండుటచే యనగా సంచారములేనందున ప్రజలు నెమ్మదిగావచ్చి ఏకోరంచము అంచము సేగేదారుల మట్టుకిచ్చుచు సులభముగా అట్టిపనులు నిర్ణయము చేయించుకొనుటయందును తాలూక్దారుగారలకట్టి యధికారము కలిగిననో రెండు అపార్థ్యమైన కష్టములు సంభవించును. ఒకటి సేగేదారులమిత్తి అంచము తెక్కువగును, రెండవది తాలూక్దారుగారలయొక్క సంచారము వల్ల వెంబడిటికి పోవలసివచ్చునో మరియు యెన్నికష్టము లనుభవించవలెనో చెప్పజాలను. కావున నిదివరకు నున్నటులనుండుటయే ప్రజలకు బహుసంతోషము. ఒకవేళ ఉన్నతదొరలకు అటులనే ఇష్టముండిన తాలూక్దారుగారల సంచారమును తొలగించిన నొకకష్టము తప్పునగును.

ఇట్లు
ఒకరు

ప్రకటనశాఖ

అయ్యా!

మీపత్రికలో విశేషముగా నిటీవల ప్రభుత్వ ప్రకటనశాఖవారివార్తలని ప్రకటించుచున్నారు. ప్రకటనశాఖ అనగా నేమి? అదెందుకేర్పడినది దానియుద్దేశము లెవ్వి? దానివార్తలనుచితముగా ప్రకటింతురా? లేక పైకము తీసికొని యిత్తురా? ప్రకటనలవలెనే ప్రకటింతురా? దానికి నెలకెంత ఖర్చగును? దానిలో కేవలము ఉర్దూ ఇంగ్లీషుభాషలే యున్నవి లేక తెనుగు మరాటి కన్నడిభాషలలోగూడ వార్తలు పంపుచేర్పాటున్నదా? ప్రజలెవ్వరైన పత్రికలద్వారా యీప్రకటనశాఖవారి వివిధవిషయములను గురించి విచారించవచ్చునా? విచారించిన జవాబిత్తురా? పత్రికలవారు వ్రాసిన నాడు ఈవిషయములను తెలుసుకొనవలెనని అనేకులనుండి సమాచారములు వచ్చెను. ఉదకొక మిత్రుడు మీపత్రికద్వారా విచారించిన సంగతి తెలియగలదని సెలవియ్యవచ్చునని ప్రకాశముమన్నాను. దయచేసి పత్రికద్వారా జవాబియ్య ప్రార్థన.

ఇట్లు విశ్వసనీయుడు

(ఈవిశేషమి నేను గా ఇన్ఫర్మేషన్ బ్యూరో వారికి వ్రాసి తెలుసుకొనవచ్చును మాకు వారేమైన తెలిపి పత్రికాముఖముగా తెలుపగలము (గో. ప.)

కోత్వాలిబల్దా ప్రకటన

మోటార్ల పరీక్ష—వాటిలైసన్సు

ఈకచేరీలో ఖానూన్ మోటారుకారు నిషాన్ (అ) బాబతు సన్ ౧౩౩౫ ఫ. పద్ధతి ననుసరించి సాల్ సన్ ౧౩౪౨ ఫసలీ సంవత్సరము కొరకై మోటారుకార్ల నడకయొక్క నూతన పరిశీలన కార్యము ౧౫ ఆబాన్ ౧౩౪౧ ఫసలీనుండి ౩౦ అజూరు సన్ ౧౩౪౨ ఫసలీవరకు అమలులో నుండగలదు. దీనియొక్క అన్నివివరములు తెలిసికొనుటకై ప్రకటన మూలముగా ప్రచురింపబడినవి. కావున మోటారుకారు యజమానులందరును తమతమ మోటారుకార్లయొక్క లైసెన్సు పొందుటకును నూతన పరిశీలనకొరకు ఏర్పాట్లు చేసికొనగోరుచున్నారు.

రాజా వేంకటరామారెడ్డి,
ఓ. బి. ఇ.
కమిషనర్ కోత్వాలీబల్దా